بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 13.01.2023 (Telugu)**

## వినమ్రులైన బద్రీ అనుచరుల పవిత్ర జీవిత సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన బుర్కీనాఫాసు దేశములోని మహ్దీఆబాద్ గ్రామములో 9 మంది అహ్మదీయుల అమరత్వ విషాద సంఘటన ప్రస్తావనతో పాటు అమరుల గొప్ప స్థాయి, పరిస్థితులకై దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.01. 2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَ اِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَ لَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. కొందరు అనుచరుల గురించి కొంత ప్రస్తావన మిగిలి వున్నదని గత ఖుత్బాలో నేను చెప్పి వుంటిని.

కావున నేడు నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) గురించి కొన్ని విషయములను ప్రస్తావింతును. వారు (రజి) బనూ అసద్ తెగకు చెందిన వారు. వారి ఎత్తు మధ్యస్తముగా వుండెను, తల వెంట్రుకలు చాలా ఒత్తుగా వుండేవి. ఒక యుద్ధము సందర్భమున వారిని అమీర్‌గా నియమిస్తు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఇట్లనిరి. నేను మీపై ఎలాంటి వ్యక్తిని అమీర్‌గా నియమిస్తున్నాననగా అతడు మీ కంటే ఉత్తముడు కాదు కాని ఆకలి, దాహమును మీ కంటే ఎక్కువ భరించగలడు. మరొక కథనము ప్రకారము ఇస్లాంలో అందరి కంటే మొదట పతాకమును హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) ప్రారంభించారు. అందరికంటే మొట్ట మొదట పరాజిత శత్రు యుద్ధ సామాగ్రిని కూడ వారు (రజి) గారే పంచి పెట్టారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) నాయకత్వములో జరిగిన ఒక యోజనము గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు ప్రస్తావించిరి. ఈ యోజనము లో తప్పనిసరి పరిస్థితిలో ముస్లిములు నిషేధిత మాసములలో యుద్ధము చేయవలసి వచ్చెను. ఈ విషయ వార్త మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా వారు (సల్లం) చాలా అసంతృప్తికి గురై ఇట్లనిరి. నేను మీకు నిషేధిత నెలల్లో యుద్ధము చేయుటకు అనుమతి ఇవ్వలేదు. కావున అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి)తో పాటు వారి సహచరులు చాలా పశ్చాత్తాపమునకు గురైరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) ఖడ్గము ఉహద్ రోజున విరిగి పోయెను. వారికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూరపు ఒక కొమ్మ ప్రసాదించిరి. అది వారి చేతిలో ఖడ్గము వలె మారెను. అదే రోజు నుండి **అర్జూన్** అనే బిరుదుతో వారు ఖ్యాతి గడించిరి. అబూనయీమ్ ఇట్లు తెలిపిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) తమ పోషకుని ప్రమాణము చేసేవారు, దైవ ప్రేమను తమ హృదయములో నాటుకొనువారు, అందరికంటే ముందుగా ఇస్లామీయ పతాకమును స్థాపించువారు.

ఒక సందర్భమున హజ్రత్ ఇమామ్ ష'బీ బనూ అసద్ యొక్క ఆరు విశిష్టతలను లెక్కించిరి. వాటిలో మూడవ దానిని, నాలుగవ దానిని ఇట్లు ప్రస్తావించిరి. అందరికంటే ముందుగా పతాకము

బనీ అసద్‌లోని ఒక వ్యక్తి అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్‌కు ఇవ్వబడెను. ఇలాగే బనూ అసద్ వారి నాలుగవ ప్రత్యేకత ఏమనగా ఇస్లాంలో అందరికంటే ముందుగా పరాజిత శత్రు యుద్ధ సామాగ్రిని కూడ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ పంచి పెట్టిరి. ఉహద్ రోజున అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ అమరులైనప్పుడు హజ్రత్ జైనబ్ బిన్తె ఖజీమా వారి (రజి) నికాహ్‌లో వుండిరి. వారు (రజి) అమరులైన తర్వాత హజ్రత్ జైనబ్‌ను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహమాడిరి.

మరో ప్రస్తావన హజ్రత్ సాలిహ్ షఖ్రాన్ (రజి) గారిది. కొందరి దృష్టిలో హజ్రత్ షఖ్రాన్ (రజి) తో పాటు ఉమ్మె ఐమన్ (రజి) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ తండ్రి తరపున వారసులుగా లభించిరి. బదర్ యుద్ధము తర్వాత వారు సల్లం వారికి స్వతంత్రత ప్రసాదించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించినప్పుడు వారికి స్నానము చేయించిన సౌభాగ్యులలో హజ్రత్ సాలిహ్ షఖ్రాన్ (రజి) కూడ ఒకరు. ఒక కథనము ప్రకారము హజ్రత్ షఖ్రాన్ (రజి) కుమారుణ్ణి హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) దగ్గరకు హజ్రత్ ఉమర్ (రజి) పంపిస్తు ఇట్లు వ్రాసిరి. నేను మీ దగ్గరకు ఒక సత్యమూర్తిని పంపుతున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఇతని తండ్రికి గల స్థాయిని బట్టి ఇతనితో వ్యవహరించండి. హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలములో వీరు (రజి) అస్తమించిరి. హజ్రత్ సాలిహ్ షఖ్రాన్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై ప్రయాణిస్తు నమాజ్ చదువుతుండగా నేను చూశాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వాహనములో వుండగా నమాజ్ చదవవచ్చా లేదా అనేది కూడ ఒక ప్రశ్నే.

మరో ప్రస్తావన హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్‌షమ్ (రజి) గారిది. వీరి పేరు మాలిక్ బిన్ దుఖ్‌షమ్ లేదా ఇబ్నె దుఖ్‌షమ్ అని కూడ ప్రస్తావించబడెను. సుహైల్ బిన్ అమర్‌ను బంధిస్తున్నప్పుడు హజ్రత్ మాలిక్ పలికిన కొన్ని కవిత్వ పంక్తులు ఇట్లు లభించినవి. నేను సుహైల్‌ను బంధించాను. అతనికి బదులుగా మరే జాతి వ్యక్తిని నేను బంధించుటకు ఇష్టపడను. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ఖారిజ సమీపము నుండి మాలిక్ బిన్ దుఖ్‌షమ్ వెళ్లిరి. వారికి 13 గాయాలయ్యెను. మాలిక్ వారితో ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హతమైన విషయము మీకు తెలుసా? అప్పుడు హజ్రత్ ఖారిజ ఇట్లు బదులిచ్చిరి. ఇలా జరిగినను అల్లాహ్ సజీవముగానే వున్నాడు. అల్లాహ్ అమరుడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం సందేశమును అందించినారు. కావున మీరు కూడ తమ ధర్మము కొరకు యుద్ధము చేయండి. మరొక కథనము ప్రకారము సాద్ బిన్ రబీ సమీపము నుండి మాలిక్ వెళ్లిరి. వారికి 12 గాయాలయ్యెను. హజ్రత్ మాలిక్ వారితో కూడ ఇలాగే మాట్లాడిరి. బదులుగా సాద్ బిన్ రబీ ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పోషకుడైన అల్లాహ్ సందేశమును అందించారు. కావున మీరు ఇస్లాం కొరకు యుద్ధము చేయండి.

ప్రజలలో కొందరు హజ్రత్ మాలిక్ గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనిరి. మాలిక్ దాంబికులకు ఆశ్రయము కల్పిస్తున్నాడు. వారు సల్లం ఇట్లడిగిరి. అతడు నమాజ్ చదవడం లేదా? చదువుతాడు, కాని అతని నమాజ్‌లో ఎలాంటి మేలు లేదని ప్రజలు బదులిచ్చిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సార్లు ఇట్లనిరి. నమాజ్ చదువుతున్న వారిని చంపకూడదని నేను ఆదేశించబడ్డాను.

మరొక కథనము ప్రకారము హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ జిరార్‌ను ధ్వంసం చేయడానికి హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్‌షమ్ (రజి)కు తోడుగా ఆసిమ్ బిన్ అదీని పంపిరి. వారి (రజి)

వంశము ముందుకు కొనసాగలేదని వారి (రజి) గురించి చర్చ లభిస్తుంది.

ఆ తర్వాత హ(జ్రత్ ఉకాష (రజి) ప్రస్తావన గలదు. వీరు (రజి) హ(జ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలములో హి(జి 12 సం॥లో అమరులైరి. ఇమామ్ షాఫయీ ఇట్లు తెలిపిరి. ఒక వ్యక్తి స్వర్గస్తుడైనను భూమి మీద వినయముగా నడిచేవారు. వారే ఉకాష. బదర్ యుద్ధము తర్వాత వెంటనే హి(జి రెండవ సం॥లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ(జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్ష (రజి)ను ఒక యోజనము కొరకు పంపగా అందులో ఉకాష (రజి) కూడ అబ్దుల్లాహ్‌కు తోడుగా వుండిరి. ఉహద్ యుద్ధము రోజున హుజూర్ సల్లల్లాహు వసల్లం వరుసగా బాణములు విసురుతుండిరి. తద్వారా విల్లు ఒక భాగము విరిగి పోయెను. హ(జ్రత్ ఉకాష (రజి) విల్లును కట్టుటకు ఒక త్రాడు తీసుకొనిరి. కాని అది చిన్నగయ్యెను. త్రాడు చిన్నగున్నది, అందడం లేదని వారు (రజి) వేడుకొనిరి. దానిని గుంజు అని వారు సల్లం ఆదేశించిరి. ఉకాష (రజి) ఇట్లు తెలిపిరి. నేను త్రాడును గుంజగా అల్లాహ్ ప్రమాణముగా అది ఎంత పొడుగైనదనగా నేను విల్లు కొసకు చాలా సులభంగా మూడు సార్లు చుట్టి కట్టినాను.

ఒక యుద్ధము సందర్భమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ప్రమాదముందని ప్రకటించిరి. అప్పుడు అశ్వరోహణులు వారి సల్లం వద్ద గుమి కూడడం మొదలు పెట్టిరి. ఆయా అశ్వరోహణులలో హ(జ్రత్ ఉకాష (రజి) కూడ వుండిరి.

మరొక ప్రస్తావన హ(జ్రత్ ఖార్జ బిన్ జైద్ (రజి) గారిది. వారి ఉప నామము అబూ జైద్ వుండెను. కొందరు ఇతర అనుచరులతో కలిసి వారు యూదులను తైరాత్‌లో ప్రస్తావించబడిన కొన్ని విషయములను ప్రశ్నించగా చెప్పడానికి యూదులు నిరాకరించిరి. ఈ విషయము గురించి పవిత్ర ఖుర్‌ఆన్ దైవవాణి కూడ అవతరించెను.

మరొక ప్రస్తావన జియాద్ బిన్ లబీద్ (రజి) గారిది. వారి ఉప నామము అబూ అబ్దుల్లాహ్ వుండెను. వారి సంతానము మదీనాతో పాటు బగ్దాద్‌లో నివాసముండెను. ఒక జాతికి ధర్మము బోధించుటకు హ(జ్రత్ జియాద్‌ను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిరి. వారు (రజి) హి(జి 41వ సం॥లో హ(జ్రత్ ముఆవియ ప్రభుత్వ హయాంలో పరమపదించిరి.

ఇలాగే హ(జ్రత్ ఖాలిద్ బిన్ బుకైర్ (రజి) ప్రస్తావన గలదు. వీరు బనూ సాద్ తెగకు చెందిన వారు. ధర్మము నేర్పించుటకు, పవిత్ర ఖుర్‌ఆన్ బోధించుటకు ఒక జాతి వైపు వీరిని కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో ఐదుగురు అనుచరులతో కలిపి పంపిరి. ధర్మము నేర్చుకొనుటకు అనే సాకుతో తీసుకెళ్లిన ప్రజలు తర్వాత అనుచరులను మోసముతో హతమార్చి అమరులుగా చేసిరి.

ఇలాగే హ(జ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ప్రస్తావన గలదు. హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక సారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బానిస అమ్మార్ సమీపము నుండి వెళ్తూ వారి యోగ క్షేమాలను అడిగిరి. అమ్మార్ ఇట్లు బదులిచ్చిరి. శత్రువులు నన్ను ఎంతగా దండిస్తున్నారనగా మీ(సల్లం) కు వ్యతిరేకంగా నేను కొన్ని మాటలు పలుకనిదే నన్ను వారు వదిలి పెట్టడం లేదు. అప్పుడు నువ్వు హృదయములో ఏమి భావిస్తుంటావని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. హృదయములో సడలని విశ్వాసమున్నదని అమ్మార్ వేడుకొనిరి. అప్పుడు వారు సల్లం ఇట్లనిరి. హృదయములో విశ్వాసము దృఢంగా వున్నచో అల్లాహ్ తఆలా నీ బలహీనతను క్షమించును.

హ(జ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో పీడనము ఎక్కువైనప్పుడు అనుచరులకు కూడ ఉత్తరములు వస్తుండెను. అనుచరులు గవర్నర్ల గురించి వస్తున్న ఈ విషయములను హ(జ్రత్ ఉస్మాన్ (రజి) కు

తెలిపిరి. సలహాల సేకరణ తర్వాత కొందరు అనుచరులను పరిశీలన కొరకు పంపబడెను. అందరు అనుకూల నివేదిక పంపిరి. కాని అమ్మార్ (రజి) తరపున ఎలాంటి సమాధానము రాలేదు. ఇందులో ఎంత ఆలస్యమైనదనగా వారు హతమైనారని భావించబడెను. కాని అసలు విషయము ఏమనగా వారు తమ సాదాతనము, రాజకీయ అవగాహన లోపము వలన కొందరు కుట్రదారుల వలలో చిక్కుకొనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. అమ్మార్ బిన్ యాసిర్ ఆ కుట్రదారుల కుట్రలో చిక్కుకొనుటకు ఒక ప్రత్యేక కారణముండెను. అదేమనగా వారు (రజి) ఈజిప్టు చేరుకోగానే ఆయా కుట్రదారులు వారిని చుట్టుముట్టిరి. తమ నోటి దురుసుతో ఈజిప్టు గవర్నరుకు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేయడం మొదలు పెట్టిరి. అమ్మార్ బిన్ యాసిర్ (రజి) తమ సాదానతము వలన ఆయా ఫిర్యాదులను నిజమని భావించిరి.

సఫ్ఫైన్ యుద్ధము సందర్భమున హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ఆయా కుట్రదారులు ఎలా మోసముతో హజ్రత్ ఉస్మాన్ (రజి) ను హతమార్చిరని అవగతం చేసుకొనిరి. సఫ్ఫైన్ యుద్ధములో వారు (రజి) ఎంతో వీరత్వముతో పోరాడి అమరులైరి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి.

ఒక విచారకర వార్త కూడ వున్నది. బుర్కీనాఫాసులో మొన్న మన తొమ్మండుగురు అహ్మదీయులు ఎంతో క్రూరంగా అమరులు చేయబడ్డారు. انا للہ وانا الیہ راجعون. వారికి విశ్వాస పరీక్ష ఎదురయ్యెను. ఇందులో వారు స్థిరత్వమును ప్రదర్శించిరి. ఏదో అకస్మాత్తుగా కాల్పులు జరప లేదు. ఒక్కక్కొరిని పిలిపించుకొని హతమార్చినారు. ఈ ఘటన వివరములు కొన్ని తెలిసినవి, మరి కొన్ని ఇంకా అందాల్సి వుంది. వివరములను నేను వచ్చే ఖుత్బాలో ప్రస్తావింతును. ఇన్ షాఅల్లాహ్. హుజూరె అన్వర్ అమరుల గొప్ప స్థాయి కొరకు దుఆ చేసిరి. జమాఅత్ సభ్యులు కూడ దుఆ చేయాలని పిలుపునిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. అక్కడి పరిస్థితులు ఇంకా మంచిగా లేవు, ఉగ్రవాదులు హెచ్చరించి పోయారు, అక్కడి అహ్మదీయుల కొరకు కూడ దుఆలు చేయండి. వారిని అల్లాహ్ తఆలా అన్ని రకాల దుష్టత్వము నుండి రక్షించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ

عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*